# ఢిల్లీ పార్టీలకు ఓటమి తప్పదు

## ఎన్నికల ప్రచారంలో అభ్యర్థి లాస్యనందిత

కంటోన్మెంట్/బొల్లారం/మారేడ్‌పల్లి, నవంబర్ 27: సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గంలో ఢిల్లీ పార్టీలకు ఓటమి తప్పదని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి లాస్యనందిత స్పష్టం చేశారు. ప్రజల పార్టీ అయిన బీఆర్ఎస్సే విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలను పరిష్కరించే సత్తా ఒక్క కేసీఆర్‌కే ఉందన్నారు. ఎన్నికలప్పుడు మాత్రమే వచ్చే ఢిల్లీ పార్టీల మాయమాటలు నమ్మి మోసపోవద్దని హితవు పలికారు. తెలంగాణను, కంటోన్మెంట్ నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో తీసుకెళ్తున్న బీఆర్ఎస్‌నే మరోసారి గెలిపించుకోవాలన్నారు. ఈ మేరకు సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గ పరిధిలోని రెండు, ఆరోవార్డులో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి లాస్యనందిత మాజీ వార్డు సభ్యులు పాండు యాదవ్‌తో కలిసి కాంటాబస్తీలో ఇంటింటికీ తిరిగి ఓట్లను అభ్యర్థించారు.

### గులాబీ గెలుపు తథ్యం

సికింద్రాబాద్ కంటోన్మెంట్‌లో గులాబీ గెలుపును ఆపడం ఎవరితరం కాదని బీఆర్ఎస్ ఎన్నికల ఇన్‌చార్జిలు ఎంఎన్ శ్రీనివాస్, కట్టెల శ్రీనివాస్ యాదవ్ స్పష్టం చేశారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి లాస్యనందితకు భారీ మెజార్టీ ఖాయమని కాంగ్రెస్, బీజేపీలకు తగిన శాస్తి తప్పదని తేల్చిచెప్పారు.

### బీఆర్ఎస్‌కు యువత మద్దతు

ప్రజలందరి దీవెనలతో కంటోన్మెంట్‌లో గులాబీజెండా ఎగరేస్తామని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి లాస్యనందిత తెలిపారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గంలో ఎటు చూసినా జై బీఆర్ఎస్ నినాదమే ప్రతిధ్వనిస్తోంది. ఈ మేరకు వందలాది మంది యువకులు.. లాస్యనందితను కలిసి తమ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. బీఆర్ఎస్ కే ఓటేస్తామని వెల్లడించారు.



కాంటా బస్తీలో బీఆర్ఎస్ అభ్యర్థి లాస్యనందితను ఆశీర్వదిస్తున్న వృద్ధురాలు

### అన్ని వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

రాష్ట్రంలో అన్ని వర్గాల సంక్షేమానికి బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర బేవరజేస్ కార్పొరేషన్ చైర్మన్ గజ్జెల నాగేష్ అన్నారు.సోమవారం తిరుమలగిరి మలనీ ఎన్‌క్లేవ్,ఎయిర్‌లైన్స్ కాలనీ,లక్ష్మీనరసింహ సొసైటీ కాలనీలో బీఆర్ఎస్ అభ్యర్థి లాస్య నందితకు మద్దతుగా ఇంటింటికీ తిరిగి ప్రచారం నిర్వహించారు.



కాంటాబస్తీలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి లాస్యనందిత, బోర్డు మాజీ సభ్యుడు పాండుయాదవ్

### అంబేద్కర్‌నగర్‌లో..

కంటోన్మెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి జి. లాస్యనందితకు మద్దతుగా మోండా డివిజన్ రైల్‌నిలయం అంబేద్కర్‌నగర్ బస్తీలో బోయిన్‌పల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ బత్తుల నారాయణ ఆధ్వర్యంలో ఎన్ని కల ప్రచారం నిర్వహించారు.



అవ్వా.. కారుకు ఓటు వేయి అంటూ వృద్ధురాలికి కారు గుర్తును చూపిస్తున్న లాస్యనందిత

### ● ఇంటింటికీ తిరిగి.. ఓట్లు అడిగి



తిరుమలగిరిలో ఓటు అభ్యర్థిస్తున్న రాష్ట్ర బేవరేజెస్ కార్పొరేషన్ చైర్మన్ గజ్జెల నాగేష్ తదితరులు



ఎల్ఐసీ కాలనీలో ఓటు అభ్యర్థిస్తున్న బోర్డు మాజీ సభ్యుడు శ్యామ్ కుమార్



బీఆర్ఎస్ అభ్యర్థి లాస్యనందితకు మద్దతు ప్రకటిస్తున్నట్లు వెల్లడిస్తున్న ముస్లిం నేతలు, చిత్రంలో జక్కుల మహేశ్వర్‌రెడ్డి



అంబేద్కర్‌నగర్ బస్తీలోఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న మార్కెట్ కమిటీ డైరెక్టర్ బత్తుల నారాయణ, బీఆర్ఎస్ నాయకులు

### ప్రజల మనిషి పజ్జన్న ప్రచార సిత్రాలు




మైనార్టీలతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతున్న పద్మారావుగౌడ్



మైనార్టీల సమావేశానికి భారీ సంఖ్యల్లో హాజరైన ముస్లింలు





మాణికేశ్వరీనగర్‌లో ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

# ఆలోచించి ఓటు వేయండి

## బీఆర్ఎస్ ఆధ్వర్యంలో అన్ని మతాలకు ప్రాధాన్యం: ఎన్నికల ప్రచారంలో పద్మారావుగౌడ్

ఉస్మానియా యూనివర్సిటీ, నవంబర్ 27: మైనార్టీల సంక్షేమానికి గతంలో ఎన్నడూ లేని రీతిలో ప్రస్తుత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రాధాన్యతను కల్పిస్తోందని డిప్యూటీ స్పీకర్, సికింద్రాబాద్ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి తీగుళ్ల పద్మారావుగౌడ్ చెప్పారు. మరోసారి బీఆర్ఎస్‌కు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజవకర్గ మైనార్టీ సంఘాల సమావేశాన్ని బౌద్ధనగర్ డివిజన్‌లోని కౌసర్ మసీదు సమీపంలో నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న పద్మారావు మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా వివిధ సంక్షేమ పథకాలు, ప్రయోజనాలు అందిస్తున్నామన్నారు. కేవలం రాజకీయాలు, ఓట్ల కోసం కాకుండా ప్రజలకు నిరంతరం అండదండగా నిలిచామని వివరించారు. ప్రజలకు ఉపకరించేలా సీతాఫల్‌మండిలో కార్యాలయాన్ని ఏర్పాటు చేసుకుని ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటున్నామని చెప్పారు. మరొకసారి కారు గుర్తుకు ఓటు వేసి, భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.



సవరాలబస్తీలో ప్రజలకు అభివాదం చేస్తూ ఓటు అభ్యర్థిస్తున్న పద్మారావుగౌడ్ ,కార్పొరేటర్ హేమ తదితరులు

● మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మహమ్మద్ ఇంతియాజ్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ అన్ని వర్గాలకు న్యాయం చేకూర్చుతున్నారని చెప్పారు. మైనార్టీల ప్రయోజనాల పరిరక్షణకు కట్టుబడి ఉన్నామని పేర్కొన్నారు.

● నగర మాజీ డిప్యూటీ మేయర్ బాబా ఫసియుద్దీన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మాత్రమే మైనార్టీలకు తగిన గౌరవం లభిస్తోందన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కంది శైలజ, సామల హేమ, రాసురి సునీత, నేతలు పాల్గొన్నారు.







పద్మారావుగౌడ్‌ను గజమాలతో సత్కరిస్తున్న అభిమానులు